ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్
- నియోజకవర్గంలోని క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ

నెల్లికుదురు: క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

నెల్లికుదురు, డిసెంబర్ 23: మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, ఎవరికీ ఏ కష్టం వచ్చినా సేవకుడిగా పనిచేస్తానని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇంటీరియర్ బాప్టిస్ట్ చర్చిలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తానని, పండుగ వేళ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరుపేదలకు కానుకలు అందిస్తున్నదని తెలిపారు. మండల వ్యాప్తంగా 100 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కానుకలను అందిస్తోందని పేర్కొన్నారు. ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి, నాయకులు ప్రభాకర్, కాసం లక్ష్మారెడ్డి, బాలాజీనాయక్, బైరు అశోక్, సతీశ్, మద్ది రాజేశ్, గుట్టయ్య, పాస్టర్లు అనుదీప్, పవన్, అబ్రహం, జోసఫ్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తా

కేసముద్రం: నియోజకవర్గంలోని క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం అందించే క్రిస్మస్ కానుకలను నిరుపేదలకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు కోరిన విధంగా మండల కేంద్రంలో బరియల్ గ్రౌండ్ (సమాధి చేసేస్థలం) ఏర్పాటు చేస్తామన్నారు. తొలుత ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమినాపురంలోని భూనీళ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మురళీ నాయక్–ఉమ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేసముద్రం విలేజీలో బొడ్రాయి వార్షికోత్సవ పూజలో పాల్గొన్నారు. సర్పంచులు గంట సంజీవరెడ్డి, భట్టు శ్రీనివాస్, ఎంపీటీసీ అంబటి లక్ష్మి, ఎంపీడీవో రవీంద్రారావు, ఆర్ఐ బాబు, సౌజన్య, ధన్నసిరి, కేసముద్రం సింగిల్ విండో వైస్‌చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, పాస్టర్లు కుమార స్వామి, విక్టర్‌పాల్, ప్రభుజీవన్ పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి: మండల కేంద్రంలోని చర్చిలో పేద క్రైస్తవులకు ప్రభుత్వం అందించిన గిఫ్ట్ ప్యాక్‌లను ఎమ్మెల్యే మురళీనాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు వీరాచారి, మోహన్‌రెడ్డి, థామస్, అల్వాల, అమరేందర్‌చారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీశ్, జిల్లా నాయకుడు బైరు అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

భూసారాన్ని పరిరక్షించాలి

- సాగులో సేంద్రియ విధానం అవలంబించాలి
- వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు చేపట్టి ఆదర్శ రైతులుగా ఎదగాలి
- రైతు దినోత్సవంలో కలెక్టర్ శశాంక



ఆదర్శ రైతులను సన్మానిస్తున్న కలెక్టర్ శశాంక, వ్యవసాయ అధికారులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 23: రైతులు భూసారాన్ని పరిరక్షించాలని కలెక్టర్ కే శశాంక సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో రైతు సహాయ వేదిక సంస్థ నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టించే రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అవలంబించాలన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని రక్షించాలన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదర్శ రైతులుగా ఎదగాలన్నారు. జిల్లాలోని ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు. ఆదర్శ రైతు జైపాల్‌రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మాలతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

యువత అన్నిరంగాల్లో రాణించాలని కలెక్టర్ శశాంక అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన యువజన ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ఆత్మ విశ్వాసంతో ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదానందం పాల్గొన్నారు.

రైల్వే ఫ్లైఓవర్ బైపాస్ రోడ్డుకు సర్వే

డోర్నకల్, డిసెంబర్ 23: డోర్నకల్ నుంచి గార్ల వరకు రైల్వే ఫ్లైఓవర్ బైపాస్ రోడ్డు కోసం శనివారం ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వే చేశారు. డోర్నకల్, గార్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లలో అధికారులు సర్వే చేస్తుండగా రైతులు అడ్డుకున్నారు. డోర్నకల్ నుంచి గార్ల రైల్వే ఫ్లైఓవర్ వరకు 1.4 కిలోమీట్ల రోడ్డు నిర్మించనున్నారు. ఏఈ చైతన్య, సర్వేయర్ వెంకట్, మాదా శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందిస్తున్న కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

డోర్నకల్, డిసెంబర్ 23: డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీలో పని చేస్తున్న 43 మంది పారిశుధ్య కార్మికులకు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకుడు యడమకంటి రవి శనివారం కార్యాలయ ఆవరణలో నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాదా శ్రీనివాస్, శీలం శ్రీను, ఎల్లావుల హరికృష్ణ, సుమీర్‌చం జైన్ , ఖాసీం, ఖాదర్ బాబా, ఆర్ భాస్కర్, నాగరాజు, రామారావు, స్వామి, ప్రవీణ్, మున్నా పాల్గొన్నారు.

ఎంపీపీ శివాజీ చౌహాన్ రాజీనామా

గార్ల, డిసెంబర్ 23: మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు మూడు శివాజీచౌహాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని జడ్పీ సీఈవోకు శనివారం అందజేశారు. మారిన రాజకీయ పరిస్థితులు, వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు శివాజీ చౌహాన్ తెలిపారు.

'కరోనా' జాగ్రత్తలు పాటించాలి

డోర్నకల్, డిసెంబర్ 23: కరోనా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి, భౌతిక దూరం పాటించాలన్నారు. శానిటేషన్‌ను ఉపయోగించాలని, ఖమ్మం వెళ్లి వచ్చే ప్రజలు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాలాయశోధర్ జైన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కురవి, డిసెంబర్ 23: మండలంలోని పెద్దతండాకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరుడు గుగులోత్ కిషన్‌నాయక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నేరాల నియంత్రణకు కృషి చేయాలి

గూడూరు, డిసెంబర్ 23: మండలంలో నేరాలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, నేరాల నియంత్రణ, స్టేషన్‌లో కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. సీఐ ఫణిధర్, ఎస్సై రాణాప్రతాప్, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సామగ్రిని పరిశీలిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

ఆశ్రమ పాఠశాలలో అధికారుల తనిఖీ

కొత్తగూడ, డిసెంబర్ 23: మండలంలోని సాధిరెడ్డిపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను డీసీఎస్ శర్మ ప్యానల్ బృందం సభ్యులు శనివారం తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులు, వంటగది, పాఠశాలల గదులను, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల పరిశీలించారు. ఐదేళ్లుగా వందశాతం ఎస్ఎస్సీ ఫలితాల్లో ముందున్న సాధిరెడ్డిపల్లి పాఠశాలను ప్యానల్ బృందం అభినందించింది. ప్యానల్ టీం హెడ్ డీసీఎస్ శర్మ, పాఠశాల హెచ్ఎం సక్రు, ప్యానల్ సభ్యులు వెంకన్న, వీరాసింగ్, అనురాధ, రమణ, హరినాథం, భద్రులాల్, పాపయ్య, మోహన్, ఉపాధ్యాయులు పూల్‌సింగ్, రవికుమర్, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, నౌసినాయక్, నరేందర్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

కేసముద్రం, డిసెంబర్ 23: కేసముద్రం విలేజిలోని బొడ్రాయి, ముత్యాలమ్మకు శనివారం జలాభిషేకం చేశారు. బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, ధ్వజస్తంభం ప్రతిష్ఠించి ఏడాది పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ ఎన్నమల ప్రభాకర్, ఆత్మ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, ఎంపీటీసీలు సట్ల వెంకన్న, కొమ్ము స్వాతి, పొదిల నర్సింహారెడ్డి, మేకల వీరన్న, రడం వెంకన్న, పోలెపల్లి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌కు అవమానం

సర్పంచ్ రామ్మూర్తి

ఇనుగుర్తి, డిసెంబర్ 23: మండల కేంద్రంలో శనివారం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమానికి తనను ఆహ్వానించకుండా అవమానించారని బీఆర్ఎస్ సర్పంచ్ దార్ల రామ్మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో క్రిస్మస్ గిఫ్ట్‌ప్యాక్‌ల పంపిణీ చేయగా, తనకు చెప్పకుండా కార్యక్రమ స్థలాన్ని మార్చి ప్రొటోకాల్ విస్మరించారని పేర్కొన్నారు. దళితుడినే కనుక ఇలా అవమానించారని, తహసీల్దార్ సైతం సమాచారం ఇవ్వలేదని తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా మురళీనాయక్ గెలిచాక మొదటిసారి ఇనుగుర్తి వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదని చెప్పారు. అధికారిక కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అయిన తనను ఆహ్వానించకపోవడంపై తహసీల్దార్, సంబంధిత రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన సలుంఖె దట్రత్రే, తండ్రి: ధ్యుండేఒ, వయస్సు: 31 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: S.R.R. తోట, వరంగల్ గారు డీకొండ రమేష్, తండ్రి: జనార్దన్, వయస్సు: 28 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: శాంతినగర్, కరీమాబాద్, వరంగల్ గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం భయనగ ఇచ్చియున్నారు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నేటి నుండి ఏడు (7) రోజులలో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడదు. డీకొండ రమేష్ గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తికి సంబంధించిన ఖాళీ స్థలం (1) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 377/2018 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) మరియు (2) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 341/2020 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) ద్వారా ఖరీదు చేసి GWMC పర్మిషన్ పొంది ఇల్లు కట్టినారు.

షెడ్యూలు ఆస్తి: S.R.R. తోట, ఫోర్టు వరంగల్ గ్రామం, జిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లాలో ఇంటి నెం. 16-1-164/3/2/A/1, సర్వే నెం. 1736/3, మొత్తం విస్తీర్ణం: 150.00 చ.గ.లు గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల రోడ్, పడమర: ఓంప్రకాష్ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: బొమ్మోజు సతీష్ గారి ఇల్లు ఇంటి నెం. 16-1-164/3/2, దక్షిణం: క్రిష్ణ మూర్తి గారి ఖాళీ స్థలం.

గమనిక: ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వబడినది. తేదీ: 29-12-2023,

ఇట్లు: **మార్గం అమరేందర్,** అడ్వకేట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి. నగర్, వరంగల్. ఫోన్: 0870-2565304. సెల్: 9493319374.

ఆరుగురు ఎస్సైల బదిలీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 23: జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న ఆరుగురు ఎస్సైలు బదిలీ అయ్యారు. కేసముద్రం ఎస్సై కే తిరుపతి ఐటీ కోర్ మహబూబాబాద్‌కు, మానుకోట రూరల్ ఎస్సై రాంచరణ్ ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్, మరిపెడ ఎస్సై డీ పవన్‌కుమార్ మానుకోట హెడ్ క్వార్టర్‌కు అటాచ్, మానుకోట టౌన్ రెండో ఎస్సై దీపిక మానుకోట రూరల్ ఎస్సైగా, గూడూరులో రెండో ఎస్సై వంశీధర్ కేసముద్రం ఎస్సైగా, మరిపెడ రెండో ఎస్సైగా పని చేస్తున్న ఎన్ జీనాథ్‌ను మరిపెడ ఎస్సైగా బదిలీ చేసినట్లు ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రామాలయ అభివృద్ధికి కృషి

- డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్

మరిపెడ: రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ, డిసెంబర్ 23: మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు శ్రీమన్నారాయణాచార్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ నిర్వాహకులు గంట్ల రంగారెడ్డి, వుల్లి శ్రీను ఎమ్మెల్యేను సన్మానించారు. ఆలయంలో జరుగుతున్న అన్నదానం, వివరాల వివరాలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగేంధర్ రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, వెర్మరెడ్డి వెంకటరెడ్డి, షేక్ తాజొద్దీన్ పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

మున్సిపల్ కేంద్రంలోని భార్గవి ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవులకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. తొలుత మరిపెడకు చెందిన పాస్టర్లు పుప్పల వెంకటేశ్వర్లు జాషువా నేతృత్వంలో ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని చిన్నగూడూరు, మరిపెడ మండలానికి చెందిన 360 లబ్ధిదారులకు పండుగ కానుకలు అందజేశారు. అనంతరం 56 మంది లబ్ధిదారులకు రూ.56లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.

కురవిలో..

కురవి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, క్రైస్తవులకు పండుగ కానుకలను ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పంపిణీ చేసి మాట్లాడారు. క్రైస్తవుల సమస్యలు తెలిపితే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గుగులోత్ పద్మా రవి నాయక్, సర్పంచ్ నూతక్కి పద్మ, ఆలయ మాజీ చైర్మన్ రామూనాయక్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల క్రైస్తవులకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ క్రిస్మస్ కానుకలను అందించారు.

యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలి

- ప్రజాప్రతినిధులు, నాయకులు, పాస్టర్లు
- జిల్లాలోని క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ

తొర్రూరు: గిఫ్ట్ ప్యాకులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్, మత పెద్దలు

తొర్రూరు, డిసెంబర్ 23: యేసుక్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందించిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను శనివారం మండల కేంద్రంలోని చర్చిలో క్రైస్తవులకు పంపిణీ చేశారు. రెవరెండ్ నిరీక్షణరావు, మత పెద్దలతో కలిసి 190 కానుకలు అందించారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పేదలు ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్‌లను అందిస్తోందని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కమిషనర్ సరస్వతి, తహసీల్దార్ వినోద్‌కుమార్, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, శ్రీనివాసరావు, ఆర్ఐ రాహుల్, నర్సయ్య, శంకర్, శ్రీనివాస్, నాగరాజు, జైసింగ్, అనిల్, పాస్టర్లు జాన్సన్, కృపాల్, కృష్ణమోహన్, జీవన్, విక్టర్‌పాల్, రంజిత్ పాల్ పాల్గొన్నారు.

గంగారం: క్రిస్మస్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ రమ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నుంచి వచ్చిన 65 క్రిస్మస్ కానుకలను తహసీల్దార్‌తో కలిసి క్రైస్తవులకు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి, వైస్ ఎంపీపీ మూడిగ వీరభద్ర, సర్పంచులు చింత సారక్క పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని క్రైస్తవులకు జీసస్ షైన్ ప్రార్థన మందిరంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి క్రిస్మస్ కానుకలు అందజేశారు. కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ లష్కర్, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలయ్య, సురేశ్ పాల్గొన్నారు.

గార్ల: మండల కేంద్రంలోని వర్తకసంఘం భవనంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేశారు. డీటీ జర్పుల సుధాకర్, పాస్టర్లు పాల్ జోసఫ్, థామస్ పాల్గొన్నారు.

బయ్యారం: భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ఎంపీటీసీ తమ్మశెట్టి కుమారి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో 150 మంది క్రైస్తవులకు కానుకలను అందించి మాట్లాడారు. డీటీ రవి, ఆర్ఐ నారాయణ, పాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మెడనొప్పి వేధిస్తుందా..

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 99596382 14. NTW-323102

HOUSE FOR SALE

★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110. NT-319210

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

CHANGE OF NAME

★I, UPPALA VIVEKANANDAM, R/o. 1-1-104/A/1, Prashanth Nagar, Opp. NIT, Kazipet, Warangal-Hanumakonda, TS. Changed My Name as UPPALA VIVEKANANDA, S/o. Uppala Nagabhushanam. NT-324488

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-314383

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వైభవంగా ముక్కోటి ఏకాదశి

మరిపెడ, డిసెంబర్ 23: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయం, పలు గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, ఆండాళ్ తిరుప్పావై ప్రవచనలు పఠించారు. అర్చకులు శ్రీమన్నారాయణాచార్యులు, గంట్ల రంగారెడ్డి, కేతిరెడ్డి భారతీరెడ్డి, సుధీర్‌రెడ్డి, బోడ రూప్లానాయక్, డొనగిరి సురేశ్, వుల్లి శ్రీను, గర్రెపల్లి కాంతారావు, వెంపటి బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

గార్ల: మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు చేశారు. భక్తులు స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

మరిపెడ: సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణ శివారులోని అనంతాద్రి ఆలయంలో శనివారం స్వయంభూ జగన్నాథ వవేంకటేశ్వరస్వామికి ముక్కోటి ఏకదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

కేసముద్రం: మండలంలోని అమినాపురంలో భూ నీల సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

డోర్నకల్: మున్సిపల్ కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకొన్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులతో మండలంలోని ఆలయాలు కిక్కిరిశాయి.

తొర్రూరు: మున్సిపల్ కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పాటిమీద సీతారామచంద్రస్వామి ఆలయంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో, అమ్మాపురం పాదుకాకీలాద్రిపై సీతారామచంద్రస్వామి ఆలయంల